# సీఎం సభకు భారీగా తరలిన పార్టీ శ్రేణులు



ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు తరలివెళుతున్న దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు



జవహర్‌నగర్‌నుంచి ఆయా కాలనీలవాసులతో కలిసి సభకు బయలుదేరిన డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



తూంకుంట మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు.



మూడుచింతలపల్లి మండలం నాగిశెట్టిపల్లి గ్రామం నుంచి కేసీఆర్ ఆశీర్వచన సభకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు.

## బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ పరిధిలో బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని మేయర్ సామల బుచ్చిరెడ్డి, పార్టీ అధ్య క్షుడు మంద సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ విశ్వనాథ్‌తో కలిసి ప్రారంభించారు –బోడుప్పల్,అక్టోబర్18.

## ఇంటింటికీ బీఆర్‌ఎస్ ప్రచారం



బీఆర్‌ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను బుధవారం ఇంటింటికి వివరిస్తూ మేడ్చల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేస్తున్న బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, పార్టీ కార్యకర్తలు. –బోడుప్పల్, అక్టోబర్18,

## సీఎంఆర్ అధ్యాపకుడికి అబ్దుల్ కలాం అవార్డు



అవార్డు అందుకుంటున్న సీఎంఆర్ అధ్యాపకుడు వెంకటేశ్వర్లు

**మేడ్చల్, అక్టోబర్ 18:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్ అధ్యాపకుడికి ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డు లభించింది. కలాం జయంతి సందర్భంగా ప్రదానం చేసిన ఎక్సలెన్సీ అవార్డులను రవీంద్రభారతిలో మంగళవారం ప్రదానం చేశారు. ఈ అవార్డుకు ఎంపికైన సివిల్ సీఎంఆర్ అసిసోయేట్ ప్రొఫెసర్ ముసిని వెంకటేశ్వర్లకు రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బండ ప్రకాశ్, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ తదితరులు అవార్డును అందజేశారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ వీఏ నారాయణ, కళాశాల కార్యదర్శి గోపాల్ రెడ్డి, డీన్‌లు, హెచ్‌వోడీలు వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

**కీసర, అక్టోబర్ 18:** కీసరలోని శివాజీనగర్ కాలనీలోని శ్రీ పోచమ్మ ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పోచమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేదపండితులు వెంపటి సాయికిరణ్‌శర్మ, సందీప్‌శర్మల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధురి వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ రమేశ్‌గుప్త, మాజీ ఉప సర్పంచ్ శ్రావన్‌కుమార్, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న సర్పంచ్, భక్తులు






ఘట్‌కేసర్/ ఘట్‌కేసర్ రూరల్ / మేడ్చల్ : నియోజకవర్గంలోని పలు ఇంజినీరింగ్ కళాశాలల్లో బుధవారం బతుకమ్మవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఒక్కచోట చేర్చి లయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ గడిపారు. సంప్రదాయ దుస్తులు ధరించి, దాండియా ఆడి, ఆకట్టుకున్నారు



మేడ్చల్ నియోజకవర్గంలో బుధవారం జరిగిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు బోడుప్పల్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో 60బస్సులో 3వేలమంది స్వచ్ఛందంగా తరలివెళ్లారు.



మేడ్చల్ నుంచి సీఎం కేసీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు



కీసర నుంచి సీఎం సభకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్‌నేతలు, కార్యకర్తలు



ఘట్‌కేసర్ ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి సభకు తరలుతున్న పోచారం బీఆర్‌ఎస్ శ్రేణులు.



పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సభకు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు, కార్పొరేటర్లు, నాయకులు.




జవహర్‌నగర్ నుంచి సభకు బయలుదేరిన మేయర్ మేకల కావ్య, పార్టీ శ్రేణులు



నాగారం మున్సిపాలిటీ నుంచి సభకు వెళ్తున్న చైర్మన్ చంద్రారెడ్డి, పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు



శామీర్‌పేట పరిధి అలియాబాద్ నుంచి కేసీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు.